# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 | సంచిక: 18 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




### వైభవంగా తెలంగాణ

## ప్రజా పాలన దినోత్సవం

**పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి**

**అమరవీరులకు నివాళులర్పించిన రేవంత్ రెడ్డి**

**సామాజిక న్యాయమే పునాదిగా పాలన అందిస్తున్నామన్న సీఎం**

**రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం)**

తెలంగాణ వ్యాప్తంగా 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ' వేడుకలు సెప్టెంబర్ 17న అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ నాంపల్లిలోని చారిత్రాత్మక పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పబ్లిక్ గార్డెన్స్‌కు చేరుకునే ముందు గన్ పార్క్ వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను స్మరిస్తూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పబ్లిక్ గార్డెన్స్‌లో పోలీసు బలగాల నుంచి రేవంత్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా సీఎం ప్రసంగిస్తూ... ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, స్వేచ్ఛ, సామాజిక న్యాయమే పునాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన 'ప్రజా పాలన'ను అందిస్తోందని స్పష్టం చేశారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

### కెసిఆర్ ఫామ్ హౌస్...

2లో..

## భూములపై సర్వే

### సమీపంలోని ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల ఆరా

# సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా రంజక పాలన

**అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న జోగులాంబ గద్వాల జిల్లా... గుడ్డం దొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 15 టీఎంసీలకు పెంచుతూ ప్రభుత్వ నిర్ణయం.**

**న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఏపీ జితేందర్ రెడ్డి.**

**గద్వాలలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు**








**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం)**

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగిస్తున్నట్లు న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఏపీ జితేందర్ రెడ్డి తెలిపారు.గురువారం ఐడిఓసి ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఏపీ జితేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు బొకేలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి అనంతరం గాంధీజీ, అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. తెలంగాణ, వందేమాతరం గీతాలను ఆలపించిన అనంతరం ముఖ్య అతిథి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రసంగిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధి పథంలో ముందుకెళ్తోందని, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందన్నారు.ఆర్టీసీ బస్సుల్లో ఆడపడుచులకు ఉచిత ప్రయాణ పథకములో భాగంగా జిల్లాలో ఇప్పటివరకూ సుమారు 3.36 కోట్ల మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారన్నారు. దీని ద్వారా మహిళలకు రూ.129.03 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు."రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని" మరింత పకడ్బందీగా అమలు చేయడంతో పాటు, ఈ పథకం క్రింద పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో, రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఈ పథకంలో భాగముగా ఇప్పటి వరకు 18,431 మందికి వివిధ రకాల వైద్య సేవలు అందించామనీ తెలిపారు. ఇందుకు గాను రూ.53.29 కోట్ల వ్యయము చేయడము జరిగిందన్నారు. దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా మన ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో జిల్లాలో 58,113 రైతులకు సంబందించి రూ.513.99 కోట్ల పంట రుణమాఫీ చేసి రుణ విముక్తులను చేయడం జరిగిందన్నారు.రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 2026-27 వానాకాలం సీజనులో 1,72,417 మంది రైతులకు రూ.263 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడము జరిగిందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాలలో నగదు జమచేయడం జరిగిందన్నారు. ఈ యాసంగి సీజనుకు గాను 75 వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 7091 మంది రైతుల నుండి 50,725 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును కొనుగోలు చేసి రూ.121.18 కోట్లను వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖకు సంబందించి నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలలో, అమలు చేస్తున్న వివిధ పథకాలలో ఉత్తమ పని తీరు ర్యాంకింగ్ లో జోగుళాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో 5వ స్థానముతో ప్రతిభ చాటిందని తెలిపారు.ఈ సంవత్సరం ఆగష్టు నుంచి అక్టోబర్ 2026కు గాను జిల్లాలో 1,90,671 రేషన్ కార్డుదారులలో 6,76,293 మందికి మూడు నెలలకు 12,110 మెట్రిక్ టన్నుల ఉచిత రేషన్ సన్న రకం బియ్యాన్ని 337 రేషన్ దుకాణాల ద్వారా లబ్దిదారులకు ముందుగానే పంపిణీ చేయడము జరిగిందని పేర్కొన్నారు. జిల్లా మొత్తం 1,89,757 స్మార్ట్ రేషన్ కార్డ్స్ ఇవ్వడము జరిగిందన్నారు.రాష్ట్రంలో మొదటి దశలో నిరుపేదలకు నియోజక వర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం జరిగిందన్నారు.రెండవ దశలో గుడిసెల్లో నివసించే వారు పక్క గృహాలు నిర్మించుకునేశీదుకు నియోజక వర్గానికి 2,000 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి లబ్దిదారులను ఎంపిక చేస్తున్నామన్నారు.

జిల్లాలో 6795 ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంనకు మంజూరు కాగా ఇప్పటివరకు 649 ఇందిరమ్మ ఇళ్ళు పూర్తి అయినవి, ఇందులో 388 ఇందిరమ్మ ఇళ్ళలో గృహ ప్రవేశము చేయగా, 5146 ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. "500 రూపాయలకే వంట గ్యాస్ పథకం" క్రింద జిల్లాలో ఇప్పటివరకు జిల్లాలో 95,754 మందికి లబ్ధి చేకూర్చడము జరిగిందని పేర్కొన్నారు. దీనికి గాను ప్రభుత్వం రూ.19.98 కోట్ల సబ్సిడీ అందజేయడము జరిగిందన్నారు."గృహజ్యోతి పథకం" 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరాలో భాగంగా జిల్లాలో ఇప్పటివరకూ 88,766 కుటుంబాలకు సంబందించిన 21,23,571 జీరో బిల్లులకు సంబందించి రూ.57.08 కోట్ల సబ్సిడీని ఇవ్వడము జరిగిందన్నారు. సామాజిక భద్రతలో భాగముగా ..మిగతా 2లో

## చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు: రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం)**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం' వేడుకల్లో భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. తెలంగాణలో రజాకార్లు జరిపిన నరమేధం, ఘోరాలను గత పాలకులు చరిత్ర పుటల నుంచి తొక్కిపెట్టారని మండిపడ్డారు. చరిత్రను ఎంత దాచాలని చూసినా సత్యం దాగిపోదని స్పష్టం చేశారు. ఎంఐఎంకు భయపడే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడానికి వెనుకాడాయని ఆరోపించారు.



# ఎండుతున్న పంటలు.. నడిగడ్డ రైతుల గోస

**సాగు నీళ్ల కొరతతో ఎండుతున్న పంటలు**

**కాలువలకు నీరు నిలిపివేయడంతో రైతుల్లో ఆందోళన**

**మరో కొన్ని రోజులు వారబందీగా నీరు విడుదల చేయాలని వినతి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం)**


వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరతతో ఉమ్మడి ఇటిక్యాల మండలంలో పంటలు ఎండిపోతున్నాయి. కాపు దశలో ఉన్న పంటలకు నీరు అందకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కాలువల్లో నీరు లేక చెరువులు, కుంటలు వెలవెలబోతుండగా.. మరోవైపు సరిపడ విద్యుత్ సరఫరా లేక బోర్లపై ఆధారపడిన పంటలకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో చేతికందాల్సిన పంటలు కళ్ల ముందే ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం**


ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉంటాయని, ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని ప్రభుత్వం ముందుగానే హెచ్చరించింది. వ్యవసాయ శాఖ అధికారులు సైతం గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. అయితే జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వచ్చి చేరిన సమయంలో జూరాలపై ఆధారపడిన ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేశారు. కాలువలకు సాగునీరు ఆలస్యంగా విడుదల కావడంతో పలువురు రైతులు వరి నాట్లు ఎక్కువగా వేసుకున్నారు.

**పూర్తి స్థాయిలో అందని సాగు నీరు**

జూరాల ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా గద్వాల, ఇటిక్యాల మండలాలకు సాగునీరు అందించే అవకాశం ఉంది. కుడి కాలువ గద్వాల మండలంలోని అనంతపురం, బస్రాచెరువు గ్రామాల మీదుగా ప్రవహించి ఉమ్మడి ఇటిక్యాల మండలంలోని జింకలపల్లి శివారులో ఉన్న ఆర్డీఎస్ డిస్ట్రిబ్యూటర్-31 వద్ద కలుస్తుంది. అయితే జూరాల కుడి కాలువ ద్వారా విడుదలైన నీరు గద్వాల మండలంలోని పలు గ్రామాల వరకు చేరినప్పటికీ.. ఇటిక్యాల మండలంలోని ఆర్డీఎస్ లింక్ కెనాల్ డి-31 నుంచి డి-40 వరకు పూర్తి స్థాయిలో నీరు అందలేదని రైతులు చెబుతున్నారు.



జూరాల కాలువ నిలిచిన వరద ప్రవాహం



శ్రీనివాస్ గౌడ్- రైతు



**నీటి విడుదల నిలిపివేత**

జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గడంతో కుడి కాలువకు సాగునీటి విడుదలను నిలిపివేశారు. దీంతో ఆర్డీఎస్ లింక్ కాలువలపై ఆధారపడిన పంటలకు నీరు అందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. గతంలో డి-31 నుంచి డి-40 వరకు ఉన్న ఆర్డీఎస్ లింక్ కెనాల్స్ ద్వారా సుమారు 24 వేల ఎకరాలకు సాగునీరు అందేది. ఈ నీటితో రైతులు వరి, వేరుశనగతో పాటు వివిధ పంటలు సాగు చేసేవారు. ప్రస్తుతం డిస్ట్రిబ్యూటరీ కాలువలకు నీటి విడుదల లేకపోవడంతో ఆయకట్టు పంటలు ప్రమాదంలో పడ్డాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులకు రైతుల వినతి**

ఎరవల్లి మండలం షేక్‌పల్లి, దువాస్‌పల్లి, బీవీరాపురం, షాబాద్, శాసనూల్, కారుపాకల తదితర గ్రామాలకు చెందిన రైతులు గురువారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా, ఇరిగేషన్ శాఖ అధికారులను కలిశారు. లింక్ కెనాల్‌కు పూర్తి స్థాయిలో సాగునీరు అందడం లేదని వివరించారు. పంటలు కాపు దశలో ఉన్నందున మరికొన్ని రోజులు వారబందీ పద్ధతిలోనైనా కాలువలకు నీటిని విడుదల చేయాలని కోరారు.

**కృష్ణా నది పక్కనే ఉన్నా..**

ఎర్రవల్లి మండలం దువాస్‌పల్లికి చెందిన కుర్వ సత్యన్న నాలుగు ఎకరాల్లో వేరుశనగ సాగు చేశారు. అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ ఎనిమిది ఎకరాల్లో వేరుశనగ, వరి పంటలు సాగు చేశారు. కృష్ణానది సమీపంలో ఉన్నప్పటికీ తమ వ్యవసాయ భూములకు సాగునీరు అందకపోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జూరాల కుడి కాలువకు అనుసంధానమైన ఆర్డీఎస్ లింక్ కెనాల్ డి-34 ద్వారా షేక్‌పల్లి, శాసనూల్, దువాస్‌పల్లి, వీరాపురం గ్రామాలకు నీరు అందాల్సి ఉందన్నారు. అర్డీఎస్ లింక్ కెనాలకు సాగునీరు నిలిపివేయడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు.

**పెట్టుబడులు మిగిలేనా?**

కుడి కాలువ నీరు గద్వాల మండలంలోని రైతులకు అందుతున్నప్పటికీ ఇటిక్యాల మండలంలోని ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు అందడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. కాలువల ద్వారా నీరు రాకపోవడంతో బోర్లపై ఆధారపడాల్సి వస్తోందని, అయితే సరిపడ విద్యుత్ సరఫరా లేక ఆ పంటలకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. నీరు, విద్యుత్ అందకపోతే పంటలు పూర్తిగా ఎండిపోయి పశువులకు మేతగా మారే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి మరికొన్ని రోజులు కాలువలకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం ఆదుకోకపోతే పంటల సాగుకు పెట్టిన పెట్టుబడులు సైతం తిరిగి వచ్చే పరిస్థితి ఉండదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పుట్టుక నుంచి తమ ఆస్తులపై

## విచారణకు సిద్ధం

**ఆ భూములు తమవేనని నిరూపించు కోవాలనడంపై ఆగ్రహం**

**వాటిని వెంటనే భేషరతుగా యజమానులకు అప్పగించాలని డిమాండ్**

**కేసీఆర్ కు 67 ఎకరాల స్థలం ఉందని అసెంబ్లీలోనే ప్రకటించారు**

**మీ ఆస్తులపైనా విచారణకు సిద్ధమా అంటూ రేవంత్‌కు సవాల్**

**సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం)**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ ఆస్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ముఖ్యమంత్రి విషప్రచారం చేస్తున్నారని, ఇందుకు ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.కళ్ళల్లో కళ్ళు పెట్టి కాదు నీ కాలర్ పట్టుకుని అడిగే దమ్ము మాకుంది అని రేవంత్ ను ఎదిరించిన బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్. 22ఏలో 30 లక్షల ఎకరాల ప్రైవేటు ..మిగతా 2లో



# 'బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం)**

నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటాలు చేసి, ప్రాణత్యాగాలు చేసిన తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ 'తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను గురువారం గద్వాలలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, యువ నాయకురాలు డికే. స్నిగ్ధారెడ్డి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ మాట్లాడుతూ... సెప్టెం బర్ 17 తెలంగాణ ప్రజల పోరాటం, త్యాగం, స్వాభిమానానికి ప్రతీక అని, నిజాం రాక్షస పాలన నుంచి విముక్తి పొందిన అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా బి జె వై ఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సమత మధు గౌడ్, జిల్లా ఓ బి సి మోర్చా అధ్యక్షుడు దేవదాస్, రాష్ట్ర ఓ బి సి మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్, కౌన్సిలర్లు శాలన్న, చంద్ర శేఖర్, బీజేపీ సీనియర్ నాయకులు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, పరమేశ్వర రెడ్డి, రజక నరసింహ, అక్బర్, మోహన్ రెడ్డి, సతీష్ మధు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా తండాల స్వయం పాలన

## కె సి ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం)**

గిరిజనుల దశాబ్దాల కలను సాకారం చేస్తూ తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చి, స్థానిక పాలనలో గిరిజనులకు ఆత్మగౌరవాన్ని అందించినందుకు గానూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు గురువారం కేటిదొడ్డి మండలం మల్లాపురం తండా ,గట్టు మండలం వాయిలకుంట తండా గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ బాసు హన్మంతునాయుడు ఆధ్వర్యంలో గిరిజన మహిళలు మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తండాల్లో గిరిజనులు అసౌకర్యాల మధ్య జీవనం కొనసాగించారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తండాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు.రాష్ట్రంలోని 3,146 గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చివేసి వాటికి మహర్దశ వచ్చేలా చేసిన ఘనత అప్పటి సీఎం కేసీఆరదేనన్నారు. ఎస్టీల రిజర్వేషన్లను 6నుంచి 10శాతానికి పెంచారని, గిరిజన విద్యార్థులకు 71 గురుకులాలు ఏర్పాటు చేశారని తెలిపారు.దాదాపు అన్ని గిరిజనతండాలకు తారు రోడ్ల నిర్మాణం చేశారన్నారు. గిరిజనుల సమగ్రాభివృద్ధి కోసం ఎస్టీ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ను కేటాయించి, చట్టబద్ధత కల్పించిన ఘనత కూడా కెసిఆర్ దేనని అన్నారు.గిరిజన మహిళల సంక్షేమానికి గత కెసిఆర్ ప్రభుత్వంలో అనేక పథకాలను అమలు చేశామని, ప్రభుత్వ పథకాలన్నింటినీ విధిగా వర్తింపజేశామని చెప్పారు. గిరిజన పంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.300కోట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. గత కెసిఆర్ గారి హయంలో గిరిజన జీపీల్లో అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడేండ్లు గడుస్తున్నా గిరిజనుల కోసం చేసిందేమీ లేదన్నారు. గిరిజనులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గిరిజన విద్యార్థుల చదువు కోసం రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు ప్రోత్సాహకం అందిస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం హామీని విస్మరించిందన్నారు..గిరిజనుల హక్కులను కాపాడుతూ వారి ఆత్మగౌరవం,సంక్షేమం, అభివృద్ధి కోసం ఎల్లప్పుడు పాటుపడేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.గిరిజనులు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలన్నారు. తండాలు పంచాయతీలుగా మారడం వల్ల స్థానిక సమస్యలను గ్రామంలోనే వేగంగా పరిష్కరించుకునే వీలు కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, సర్పంచులు సాకి డేవిడ్, తిమ్మప్ప,మాజీ సర్పంచులు కృష్ణవేణి నరేందర్ నాయక్,లక్ష్మీకాంత్ రెడ్డి, అంగడి బసవరాజ్,పటేల్ జనార్దన్ రెడ్డి,ప్రతాప్,రంగ నాయక్,బీచుపల్లి,చక్రీధర్ రెడ్డి,వెంకటేష్ నాయుడు,బాసు గోపాల్,ఎస్.రాము నాయుడు, టీ.రవి,రాజు నాయుడు,బోయలగూడెం నాగరాజు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,సోమశేఖర్ రెడ్డి,కిష్టప్ప,బాసు బొజ్జయ్య నాయుడు, వీరేష్ నాయక్, పూడూరు రఘు నాయుడు,ఒదే నాయక్,లక్ష్మారెడ్డి,రాము,పాగుంటప్ప,కరెప్ప, స్వామి, రామకృష్ణ,ఆంజనేయులు, అరవిందు, గోవిందు, రజినీబాబు,నరసింహులు నాయక్,కృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా రంజక పాలన

"చేయూత పెన్షన్ పథకము" క్రింద జిల్లాలో 66,548 మంది లబ్దిదారులకు ప్రతి నెల రూ.16.23 కోట్ల పెన్షన్లు పంపిణీ చేయడము జరుగుతుందన్నారు. కొత్త పెన్షన్ లకీ 16 సెప్టెంబర్ 2026 వరకు జిల్లాలోని అన్ని మండలాలలో, మున్సిపల్ కార్యాలయాలలో దరఖాస్తులను స్వీకరిండము జరిగిందన్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు అట్టి దరఖాస్తులను పరిశీలించడము జరుగుతోందన్నారు.

జిల్లాలో 311 గ్రామ సంఘాల పరిధిలో 8015 స్వయం సహాయక సంఘాలలో 85,633 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరములో 7222 స్వయం సంఘాలకు రూ.212.65 కోట్ల బ్యాంక్ రుణ లింకేజీ లక్ష్యంగా ఇప్పటివరకు 868 స్వయం సహాయక సంఘాలకు రూ.92.88 కోట్ల రుణాలను మంజూరు చేయడము జరిగిందన్నారు.

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానములో ఉన్నది. జిల్లాలో ఇప్పటివరకు 827 మంది లబ్ధిదారులకు రూ.1.65 కోట్ల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగముగా మొదటి విడతలో జిల్లాకు రూ.4.68 కోట్ల వ్యయముతో 13 బస్సులను కేటాయించడం జరిగిందన్నారు.

**జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం.**

నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.19 టీఎంసీల నుంచి 15 టీఎంసీలకు పెంచేందుకు నిర్ణయము తీసుకుంటూ మంత్రివర్గం ఆమోదము తెలిపిందన్నారు. ఇందులో భాగముగా అవసరమైన భూసేకరణకు రూ.165 కోట్ల నిధులను ప్రభుత్వము మంజూరు చేసిందన్నారు. అలాగే గట్టు ఎత్తిపోతల ప్రాజెక్ట్ సామార్థ్యాన్ని 1.3 టీఎంసీల నుంచి 3.0 టీఎంసీలకు పెంచుతూ రూ.1,781 కోట్లతో ప్రాజెక్ట్ రీ-డిజైన్ కు కూడా క్యాబినెట్ నిర్ణయించిందన్నారు.మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణ పనులను కూడా వేగవంతం చేసి పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా హామ్ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.339.39 కోట్ల నిధులు మంజూరు చేయడంతో రహదారులు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇటీవలే ధరూరు వద్ద శంకుస్థాపన చేశారన్నారు. గద్వాలలో మెడికల్ కళాశాల అకాడమిక్ బ్లాక్ తో పాటు వసతిగృహాల నిర్మాణానికి రూ.128 కోట్ల నిధులు మంజూరు చేసినందున పనులు కూడా ప్రారంభ మయ్యాయని తెలిపారు. గద్వాలలో రూ. 34.20 కోట్ల నిధులతో నర్సింగ్ కళాశాల భవనాలు, రూ.23.75 కోట్ల నిధులతో క్రిటికల్ కేర్ యూనిట్ భవనాలను నిర్మించగా త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు.గద్వాలలో నూతనంగా ఆర్డిఓ కార్యాలయ భవన నిర్మాణానికి, రెండు నియోజకవర్గాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవన నిర్మాణాలతో పాటు కేటీ దొడ్డి, ఉండవెల్లి, రాజోలి మండలాల్లో తహసిల్దార్ కార్యాలయాల భవనాలను నిర్మించేందుకు కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెప్పారు.

జిల్లాలో ఎస్ఐఆర్ లో భాగముగా ప్రస్తుతము మ్యాపింగ్ కానీ, అనామలిష్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటిస్ లు ఇవ్వడము జరిగిందన్నారు. హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయడము జరిగిందనీ తెలిపారు. అక్ష్యరాస్యతలో జోగులాంబ గద్వాల జిల్లాను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతము చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగముగా ఈ ఏడాది జూన్ లో పాఠశాలలు ప్రారంభానికి ముందే అన్ని విద్య సంస్థల ప్రధాన ఉపాధ్యాయులకు ఎర్రవల్లిలో జ్ఞానదీప్తి పేరుతొ వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడము జరిగిందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో అధనముగా 120 మంది విద్య వలంటీర్లను నియమించామన్నారు. జిల్లాకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలతో పాటు రెండు నియోజవర్గాలలో తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ మంజూరు కాగా వీటి పనులు పురోగతిలో ఉన్నాయనీ పేర్కొన్నారు.

జిల్లాలో ప్రతి సోమవారము ప్రజావాణి కార్యక్రమమును జిల్లా స్థాయిలో, రెవిన్యూ డివిజన్ స్థాయిలో మరియు మండల స్థాయిలో కూడా నూతనంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సకాలములో పరిష్కరిస్తున్నామన్నారు.

ఇవే కాక జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖలకు సంబంధించి అనేక అభివృద్ధి పనులు నిర్మాణ దశలో ఉన్నందున నడిగడ్డ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ఇలా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావిస్తూ ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగిస్తూ, తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు.అనంతరం పలు విద్యాసంస్థల చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిధులు ప్రశంసిస్తూ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలంపూర్ శాసనసభ్యులు విజేయుడు, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, రాష్ట్ర గొర్రెలు మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత, వాల్మీకి బోయ కార్పోరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, అదనపు కలెక్టర్లు మధుమోహన్,నర్సింగరావు, అదనపు ఎస్పీ శంకర్, ఆర్డీవో శ్రీనివాసరావు, గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మంజుల, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఫామ్ హౌస్...
# భూములపై సర్వే షురూ

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం)**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఫామ్‌హౌస్ భూములపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో నివేదికలు సిద్ధం చేస్తున్నారు.ఫామ్‌హౌస్‌కు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, గతంలో ఆ భూములను సాగు చేసిన రైతుల పేర్లు, ప్రస్తుత భూ రికార్డుల వివరాలతో అధికారులు సమగ్ర నివేదికలను రూపొందిస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనకు అనుగుణంగానే అధికారులు ఇప్పుడు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంపై దృష్టి పెట్టారు. కేసీఆర్ భూముల విస్తీర్ణం, వాటి స్వరూపంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.

# పుట్టుక నుంచి తమ ఆస్తులపై
# విచారణకు సిద్ధం

**మొదటి పేజీ తరువాయి...**

భూములు ఉన్నాయని ప్రకటించిన రేవంత్, వాటిని తమవేనని నిరూపించుకోవాలనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రైవేటు భూములను నిర్ధారించిన తర్వాత వాళ్ళకి బే షరతుగా స్వాధీనం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కెసిఆర్ ఫామ్ హౌస్ స్థలాలపై వివరణ ఇస్తూ, నువ్వు చెప్పేది ఏందిరా సన్నాసి కేసిఆర్ అసెంబ్లీలోనే చెప్పిండు 67 ఎకరాలు ఉందని ఆయన పేర్కొన్నారు అసలు నీ ఆస్తులు ఏం చేసి సంపాదించినవో నువ్వు ప్రకటించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు ఉన్నది 1,000 ఎకరాలు కాదని, కేవలం 67 ఎకరాలు మాత్రమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రే అసెంబ్లీ వేదికగా అంగీకరించారని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ముఖ్యమంత్రికి ఓ సవాల్ విసిరారు. "కేసీఆర్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మా కుటుంబం ఆస్తులపై పూర్తిస్థాయి విచారణకు మేము సిద్ధం. మరి పుట్టినప్పటి నుంచి మీ ఆస్తులపై విచారణకు మీరు సిద్ధమా?" అని రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు.కేసీఆర్ వ్యవసాయాన్ని ప్రేమించే నిజమైన రైతు అని, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ ఆయన సాగు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కొందరు భూమిని ఒక వ్యాపార వస్తువుగా చూస్తే, కేసీఆర్ మాత్రం దానిని ఎంతో పవిత్రంగా భావిస్తారని పేర్కొన్నారు. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై అనవసర రాద్ధాంతం చేస్తూ రేవంత్ రెడ్డి 'సెల్ఫ్ గోల్' చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. కేసీఆర్ తండ్రికి వందల ఎకరాల ఆస్తి ఉండేదని, చింతమడకలోని తమ పాత ఇంటిని ప్రభుత్వ పాఠశాల కోసం విరాళంగా ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. 22ఏ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడతామని ఆయన పునరుద్ఘాటించారు.



# సిద్దిక్ నగర్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**శేరిలింగంపల్లి : సెప్టెంబర్ 17,(నమస్తే ఉదయం)**

అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్ కాలనీలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విమోచన దినోత్సవం పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి పిలుపు మేరకు సెప్టెంబర్ 17న గణేశ్ మండపం వద్ద ఛత్రపతి శివాజీ సేన సభ్యుడు కైలా రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి అంజయ్య నగర్ డివిజన్ నాయకులు అంజనేయులు సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం విధిగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అంజనేయులు సాగర్ మాట్లాడుతూ ఐకమత్యంతోనే సమాజంలో ఎన్నో సమస్యలను అధిగమించి విజయాలు సాధించవచ్చు తెలంగాణ విమోచన దినోత్సవ స్ఫూర్తితో యువత అంతా కలిసికట్టుగా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల సమయంలో జాతీయ జెండా ఎగురవేయడం దేశభక్తికి, భక్తికి ప్రతీకగా నిలుస్తుందని, ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, తగిన జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో సిద్ధిక్ నగర్ జనరల్ సెక్రెటరీ కైలా రవీంద్ర రెడ్డి, నాయకులు సదార్ రాము, లక్ష్మయ్య సాగర్, భీం సాగర్, సంపత్ రెడ్డి, గణేశ్, రోహిత్ సాగర్, అభిలాష్, సాయి తదితరులు పాల్గొన్నారు.




సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో ముువ్వన్నెల జెండా ను ఆవిష్కరిస్తున్న సిపి ఇతర అధికారులు..

# ప్రజా సంక్షేమం, భద్రత, అభివృద్ధే లక్ష్యంగా 'ప్రజాపాలన'.. సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్

**శేరిలింగంపల్లి : సెప్టెంబర్ 17, (నమస్తే ఉదయం)**

ప్రజల సంక్షేమం, భద్రత, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగడమే నిజమైన ప్రజాపాలన అని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ స్పష్టం చేశారు. ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీసు సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా బాధ్యతాయుతంగా సేవలు అందించడమే తమ ప్రధాన ధ్యేయమని సీపీ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మహిళలు, బాలికలు, వృద్ధులు వలస కార్మికుల భద్రతకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నగరంలో ట్రాఫిక్ నియంత్రణను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని చెప్పారు. చట్టాలను గౌరవిస్తూ పౌరులు పోలీసులకు సహకరించాలి. ప్రజలు పోలీసుల మధ్య నమ్మకం, సహకారం పెరిగినప్పుడే సురక్షితమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని వివరించారు. సైబరాబాద్ పోలీసులు ప్రజల సేవలో నిరంతరం అంకితభావంతో పనిచేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, ఎస్బీ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, అడిషనల్ డీసీపీ షమీర్‌తో పాటు పలువురు సీనియర్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న బిజెపి నాయకులు రవికుమార్ యాదవ్..

# అంజయ్య నగర్‌లో ఘనంగా 'తెలంగాణ విమోచన దినోత్సవం'

## జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ నేత రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి : సెప్టెంబర్ 17, (నమస్తే ఉదయం)**

తెలంగాణ స్వాతంత్ర్యం కోసం భారత్‌లో విలీనం కోసం ప్రాణాలర్పించిన పోరాట యోధుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి ప్రాథమిక బాధ్యత అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, అంజయ్య నగర్ డివిజన్‌లో నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవ' వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలు, వారి అమరత్వ స్ఫూర్తి కలకాలం నిలిచిపోతాయని అన్నారు. భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ దిశా నిర్దేశంలో సాగిన 'ఆపరేషన్ పోలో' సైనిక చర్య ద్వారా నిజాం పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన చారిత్రక ఘట్టాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ చారిత్రక విజయానికి గుర్తుగానే ప్రతి ఏటా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి పద్మ, జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు సాగర్, సీనియర్ నాయకులు వినయ్, ఓబుల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సరోజ, ఆమని, కిషన్ సింగ్, ఆత్మారామ్, ముకేష్, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల లో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన, విమోచన దినోత్సవాలు


వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య


బుద్వేల్ లోని జీహెచ్ ఎంసీ అత్తాపూర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తదితరులు



ఉప్పర్‌పల్లిలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న బీజేపీ సీనియర్ నాయకులు బొక్క బాల్ రెడ్డి

**బుద్వేల్, సెప్టెంబరు 17 (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు పునరం కితం కావాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య కోరారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం వద్ద గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తెలంగాణ లో ప్రజా పాలన ఎర్పడటానికి జరిగిన సుధీర్ఘ పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో....**

జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రజా పాలన దినోత్సవాలను


ఉప్పర్ పల్లి లో గల బీ ఆర్ ఎస్ కార్యాలయం వద్ద జాతీయ జెండా తో పాటు బీ ఆర్ ఎస్ జెండాను ఎగురవేస్తున్న ఆ పార్టీ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య తదితరులు


కాటేదాన్ డివిజన్ లో జాతీయ పతాకం, బీ ఆర్ ఎస్ జెండాను ఎగురవేస్తున్న బీ ఆర్ ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్

నిర్వహించారు. ప్రతి ఒక్క అధికారి అభివృద్ధి లో పాలు పంచుకోవాలన్నారు. ప్రజలకు మెరుగైన పాలన, కావాల్సిన సౌకర్యాలు అందించినప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ నరేందర్ గౌడ్, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి. ఈఈ వెంకట శేషయ్య తో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాలు :**

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాలను నిర్వహించారు. జాతీయ జెండా తో పాటు బీఆర్ఎస్ జెండాలను ఎగురవేసి తెలంగాణ ను సాధించుకున్న విధానాలను గుర్తు చేసుకున్నారు. కాటేదాన్ డివిజన్ల లోని పలు చోట్ల ఆ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఉప్పర్ పల్లి లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి జాతీయ జెండాను, బీఆర్ఎస్ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో....**

బీజేపీ సీనియర్ నాయకులు బొక్క బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పర్పల్లి లో గురువారం జాతీయ జెండా ను ఎగురవేశారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి కలిగించిన రోజని గుర్తు చేసుకున్నారు.


బాపుఘాట్ నుంచి హైదర్ గూడ నందన వనం అపార్ట్ మెంట్ వరకు వేసిన సీ సీ రోడ్డు ను పరిశీలిస్తున్న రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఈ నరేందర్ గౌడ్ , ఈ ఈ వెంకట శేషయ్య తదితరులు


రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ పత్తి కుంట వద్ద జరుగుతున్న వినాయక నిమజ్జనాలు, ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకుంటున్న రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

## రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలలో జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి పర్యటన

**బుద్వేల్, సెప్టెంబరు 17 (నమస్తే ఉదయం)**

హైదర్ గూడ డివిజన్ బాపుఘాట్ వద్ద వేస్తున్న సీసీ రోడ్డు, బాపుఘాట్ నుంచి నందన వనం మార్గంలో మూసీ నది గూండా విస్తరిస్తు వేసిన సీసీ రోడ్డు పనులను గురువారం జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. నం దనవనం అపార్ట్మెంట్ వద్ద వేసిన సీపీ రోడ్డుకు క్యూరింగ్ బాగా చేస్తున్నారని అభినందించారు. బాపుఘాట్ వద్ద చేపట్టిన రోడ్డుకు కూడా క్యూరింగ్ చేపడితే బాగుంటుందన్నారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని అనేక బస్తీలు, కాలనీలలో రోడ్లు వేయడం జరుగుతుందని, ఆ పనులు నాణ్యతగా జరిగేటట్లు చూడాలని అధికారులను కోరారు.

**పత్తికుంట వద్ద నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన :**

రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ లో ఉన్న పత్తికుంట వద్ద వినాయకుల నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ఆయా విభాగాల అధికారులు కృషి చేయాలని జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు. పారిశుధ్య నిర్వహణ, క్రేన్లు సక్రమంగా పనిచేస్తున్నాయా.. లేదా అని చూసుకోవడం, వీధి దీ పాల పనితీరు ను ఎప్పటికప్పుడు చూసుకుంటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి, జోనల్ ఎస్ఈ నరేందర్ గౌడ్. అత్తాపూర్ ఈఈ వెంకట శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల మహిళా సమాఖ్యలో..
# అసలు ఏం జరుగుతుంది


**రెండు సార్లు మెమో.. ఒక సారి షోకాజ్ నోటీసు..**

**ఐదు లక్షల యాభై ఐదు వేల రూపాయలు డ్రా..**

**మండల మహిళా సమాఖ్య కార్యాలయంలోనే.. కానా పినా సోజానా.**

**పట్టించుకొని సంబంధిత అధికారులు..**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)**




జోగులాంబ గద్వాల జిల్లా కె టి దొడ్డి మండల ఏపీఎం పై గత రెండు నెలల నుంచి వస్తున్న అవినీతి ఆరోపణలు వస్తున్న తరుణంలో.. ఇ విషయం వార్తా పత్రికల్లో ప్రచురించడంతో ఏపీఎం కు రెండు సార్లు మెమో, ఒక సారి షోకాజ్ నోటీసు ఇచ్చామని డి ఆర్ డి ఏ పిడి ముసాయిదా బేగం చెప్పారు. కానీ ఇట్టి విషయం పై వివరాలు గోప్యంగా ఉంచారు. పలుమార్లు పత్రికా విలేకర్లు అడిగినా, చరవాణి ద్వారా ( వివరాల కోసం/ వివరణ కోసం ఫోన్ చేస్తే లిఫ్ట్ చెయ్యని డి ఆర్ డి ఏ పిడి ముసాయిదా బేగం ) ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకపోయింది. డి ఆర్ డి ఏ కార్యాలయానికి వెళ్ళి అడిగినా నేను మీటింగ్ ఉన్నా అని తెలివిగా చెప్పడం జరిగింది. పలుమార్లు ఫోన్ చేసిన ఎత్తడం లేదు పిడి మేడం ముసాయిదా బేగం. డిఆర్డిఏ, సెర్ప్ ఏపీ డి శ్రీనివాస్ కూడా సమాధానం చెప్పడంలో తడబడుతున్నాడు. నిజంగా మెమోలు,సోకాజ్ నోటీస్ లు ఇచ్చారా లేఖ ఇచ్చినట్టు డ్రామాలు ఆడుతున్నారా అనే సందేహం కలుగుతుంది. కే టి దొడ్డి మండల మహిళా సమాఖ్య లో అసలు ఏం జరుగుతుంది. ఐదు లక్షల యాభై ఐదు వేల రూపాయలను మండల అకౌంటెంట్ వెంకటేష్ డ్రా చేసినట్టు, అందులో మూడు లక్షలు గువ్వల దీన్నే గ్రామ మహిళా పోదుపు సంఘాలకు ఇచ్చినట్టు, ఐదు వేల రూపాయలు మండల మహిళా సమాఖ్య కార్యాలయం రెంట్ కట్టినట్టు,మిగిలిన రెండు లక్షల యాభై వేల రూపాయలు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలోనీ బీరువాలో పెట్టినట్టు సమాచారం. ఏపీఎం అక్కడే తినడం, అక్కడే పడుకోవడం జరుగుతుంది. ఇట్టి విషయం పై అకౌంటెంట్ వెంకటేష్ ను వివరణ కోరితే.. పైన కనపరిచినట్టు చెప్పడం జరిగింది. మిగిలిన డబ్బులు కార్యాలయంలో ఎందుకు పెట్టారు అని అడిగితే.. అదే నేను చేసిన తప్పు అని వంకర సమాధానం చెప్పడం జరిగింది.ఇక ఏపీఎం ఇట్టి విషయం పై మౌన వ్రతం చేస్తున్నాడు. ఎన్ని సార్లు ఫోన్ చేసినా, ఫోన్ ఎత్తకుండా మౌనవ్రతంలోనే ఉండిపోయారు. ఇట్టి విషయం జిల్లా సంబంధిత అధికారులు అయిన డి ఆర్ డి ఏ పిడి అధికారి ముసాయిదా బేగం, డి ఆర్ డి ఏ, సెర్ప్ ఏ పి డి అధికారి శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లినా వారు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు.

## జలమండలిలో
# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం)**


జలమండలి ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం స్వీకరిస్తున్న ఎండి అశోక్ రెడ్డి, జె ఎం డి మయాంక్ మిట్టల్

జలమండలి ప్రధాన కార్యాలయంలో గురువారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించారు.ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణతో నేరుగా ప్రజలకు సేవలందించే సంస్థగా జలమండలి మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జేఎండీ మయాంక్ మిట్టల్, రీజినల్ ఈడీలు పంకజ, సంతోష్, పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఆపరేషన్ డైరెక్టర్లు నారాయణ, ప్రభు, రెవెన్యూ డైరెక్టర్ కిరణ్ కుమార్, ఫైనాన్స్ డైరెక్టర్ కేదారేశ్వరి, చీఫ్ జనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లు, సీనియర్ అధికారులు, ఉద్యోగులు, తెలంగాణ జలమండలి ఉద్యోగుల సంఘం అధక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి, యూనియన్ నాయకులు, ఇతర కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వీరుల త్యాగాలు వెలకట్టలేనివి: బొక్క బాల్ రెడ్డి

**ఉప్పర్‌పల్లిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం)**

తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వీరుల త్యాగాలు వెలకట్టలేనివని బి జె పి నాయకులు బొక్క బాల్ రెడ్డి అన్నారు.గురు వారం రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్‌పల్లి లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయం ఉప్పర్‌పల్లి బస్ స్టాండ్ ఆవరణలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను బి జె పి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు బొక్క బాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రాంతానికి విముక్తి కలిగించేందుకు పోరాడిన వీరుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. తెలంగాణ విమోచన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల సేవలను స్మరించుకుంటూ, నాటి పోరాట యోధుల చారిత్రక త్యాగాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందాని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సులిగే విఠల్, గోనే శ్రీకాంత్ రెడ్డి, ఉప్పిలితి పవన్, పలుగుచెరువు నరేందర్, వనపర్తి భూపాల్, నర్సింగ్ రావు, రమేష్, మహేష్, ప్రవీణ్, బాలసాయి, మద్యపాగ తరుణ్, సద్దుల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## జూరాల లింక్ నుండి తక్షణమే ఆర్ డి ఎస్ కెనాల్ నీళ్లు వదులాలి: బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు.రామచంద్రారెడ్డి

**లింక్ కెనాల్ దగ్గర బీజేపీ ధర్నా**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం)**

జూరాల నుంచి ఆర్డీఎస్ డిస్ట్రిబ్యూటర్ 31 దగ్గర కలపడం జరిగింది ప్రభుత్వము నిర్లక్ష్యం వల్ల ఇప్పటివరకు గతంలో ఉన్నటువంటి బి.ఆర్.ఎస్ గాని ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ గాని ఈ యొక్క రైతులను శీతకన్ను వల్ల ఇప్పటివరకు నీళ్లు రావడం లేదు ఎందుకంటే ఈ సంవత్సరం మీ అందరి చూస్తున్నారు పెద్ద ఎత్తున ఎల్ నినో ద్వారా లోటు వర్షపాతం రావడం జరిగింది ఆర్ డి ఎస్ శాశ్వత పరిష్కారం కోసం పలుమార్లు పలు రకాల రైతులు ఉద్యమం చేస్తే కూడా రాష్ట్ర ప్రభుత్వం కనీసం నిమ్మకి నీరు ఎత్తనట్టు వ్యవహరిస్తుంది వెంటనే జూరాల లింకు కలిపి చివరి ఆయకట్ట డి 31 నుండి డి 40 వరకు 24 వేల ఎకరాలకు రైతులకు నీళ్లు వస్తాయి మరి రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుంది గతంలో టిఆర్ఎస్ గాని ఇప్పుడు కాంగ్రెస్ గాని కనీసం పట్టించుకోవడం లేదు వాళ్ళు కొత్త ప్రాజెక్టు కొత్త ప్రాజెక్టులు అంటున్నారు కానీ పాత ప్రాజెక్టులో పరిస్థితి ఏంది 1945లో ప్రారంభమైంది అంటే దాదాపు స్వాతంత్రం రాకముందే ప్రారంభమైతే ఇప్పటివరకు 87500 ఎకరాలు ఏ ప్రభుత్వం ఇవ్వలేదు ఈ ఉమ్మడి జిల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఎలాంటి హామీలు నెరవేర్చలేదు మరి ఒకసారి రేవంత్ రెడ్డి ని సూటిగాడుతున్నాం మీరు సిందనూర్ దగ్గర మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ధర్నా చేస్తే మీరు వచ్చి కెసిఆర్ దుర్మార్గుడు కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇస్తానే అబద్ధపు ప్రచారంతో ఓట్లు దండుకున్నారు అలంపూర్ నియోజకవర్గ ప్రజల ఆలోచించాలి కచ్చితంగా రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారు ఆర్డీఎస్ చివరి ఆయకట్టు వరకు నీళ్లు వచ్చేవరకు భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున పార్టీ రైతుల పక్షాన పోరాడుతుంది అని అన్నారు ఈకార్యక్రమం లో సంజీవరెడ్డి ,నాగేశ్వర్ రెడ్డి, మురళీకృష్ణ, పిడుగు వెంకటేష్, పృథ్వీరాజ్ సింగ్, అంజి, లక్ష్మీనారాయణ, తిమ్మప్ప ,వీరేష్, శివకృష్ణ, వికాస్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో వాహనాల వేలం..

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం)**

వివిధ కేసులలో పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలను వేలం వేయనున్నట్టు రాజేంద్రనగర్ ఎక్సైజ్ సీఐ ఎండీ.నజీర్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 18వ తేదీన ఉయదం 11గంటలకు శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ఈ వేలం పాటు ఉంటుందని తెలిపారు.ఆసక్తి ఉన్న వారు తమ ఆధార్ కార్డ్ కాపీ,పాన్‌కార్డ్ కాపీతో పాటు..నగదుతో,లేదా డీడీ రూపంలో ముందుగా జమచేసి వేలంలో పాల్గొనాలని చెప్పారు. వేలం పాటలో వాహనం పొందని వారికి ఈ నగదు తిరిగి చెల్లించబడుతుందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురు దుర్మరణం

**రెండు వారాలలో పెళ్లి కావలసిన కూతురు,**

**కుటుంబ పెద్ద మరణంతో ఆ కుటుంబంలో విషాద చాయలు**

**బుద్వేల్, సెప్టెంబరు 17 (నమస్తే ఉదయం)**


ఇస్మాయిల్ ఖాన్


బురుషాన్ బేగం

రెండు వారాలలో పెళ్లి ఉండగా, పెళ్లి కార్డులు పం చడానికి వెళ్లి వస్తున్న పెళ్లి కుమార్తె తో పాటు ఆమె తండ్రి బుధవారం రాత్రి 11:18 నిమిషాలకు ఆరాం ఘర్ చౌరస్తా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈ సంఘటన వారి కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. అక్టోబరు 2వ తేదీన వారి ఇంట్లో పెళ్లి ఉండటంతో సంతోషంగా ఆ కుటుంబం పెళ్లి పనులలో ఉంది. పెళ్లి కూతురు తో పాటు ఆమె తండ్రి మరణించడం తో ఆ కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి. వివరాలను మైలార్దేవుపల్లి ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ వెల్లడించారు. రాజేం ద్రనగర్ నియోజకవర్గం సులేమాన్ నగర్ కు చెందిన జాఫర్ ఖాన్ కుమారుడు ఇస్మాయిల్ ఖాన్ (44) కు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు. ఇస్మాయిల్ ఖాన్ చార్మినార్ వద్ద బ్యాగులు విక్రయిస్తు కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అక్టోబరు 2వ తేదీన ఇస్మాయిల్ ఖాన్ కుమార్తె బుషారా బేగం (24) వివాహం ఉంది. బుధవారం సాయంత్రం ఇస్మాయిల్ ఖాన్ తన టీవీఎస్ చాంప్ పై కుమార్తె బుషారా బేగం తో కలసి పహాడీ షరీఫ్ లో పెళ్లి పత్రికలు పంచి రాత్రి తిరిగి ఇంటికి వస్తున్నారు. వారు 11:18 నిమిషాలకు ఆరాంఘర్ చౌరస్తా కు చేరుకున్నారు. అదే సమయంలో వెనుకాల నుంచి వేగంగా వచ్చిన టీఎస్07 డబ్ల్యు 3884 నెంబర్ కంకర టిప్పర్ టీవీఎస్ చాంప్ ను బలంగా ఢీ కొట్టడంతో పాటు ఇస్మాయిల్ ఖాన్ ను , బుషారా బేగం ను కొద్ది దూరం వరకు ఈడ్చుకెళ్లింది. ఈ ప్రమాదంలో తండ్రి కూతుల్లిద్దరు అక్కడిక్కడే దుర్మరణం చెందారు. సమాచారం తెలుసుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు ప్రమాదానికి కారణమైన టిప్పర్ ను స్వాధీనం చేసుకున్నారు. మరణించిన ఇస్మాయిల్ ఖాన్, ఆయన కుమార్తె బుషారా బేగం ల మృత దేహాలను పోస్టు మార్థం నిమిత్తం ఉస్మానియా మార్చ్యూరికి తరలిం చారు. కేసు ను మైలార్దేవుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదశాత్తు చెలరేగిన మంటలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం)**

గద్వాల మండలం చెనుగోనిల్లి గ్రామ శివారులో గల పెద్ద చెరువు వద్ద ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది. గురువారం మధ్యాహ్నం పెద్ద చెరువు సమీపంలో ఉన్న విద్యుత్ డబుల్ పోల్స్ వద్ద ఉన్న జంపర్ల వద్ద నిప్పులు చెలరేగి విద్యుత్ వైర్లు తెగిపడి కిందపడటంతో మంటలు వ్యాపించాయి. దీంతో చెరువు వద్ద ఉన్న గడ్డి, చెట్లకు మంటలు వ్యాపించాయి. గమనించిన స్థానిక రైతు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో ఫైర్ ఇంజిన్ సాయంతో మంటలు ఆర్పారు. పెద్ద చెరువు చుట్టు ఉన్న జమ్ము, చెట్లు పూర్తిగా మంటలలో కాలిపోయాయి. అయితే..గద్వాల 33కేవి విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతోందని, లోడ్ ఎక్కువై జంపర్ వద్ద మంటలు చెలరేగి ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.



# అర్హులైన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు

**కేంద్ర వ్యవసాయ, పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం)**

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన రైతులు మరియు మహిళా సంఘాల సభ్యులతో ముఖాముఖి ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ, పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. విశ్వకర్మ జయంతి, హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో గతంలో రజాకార్ల దాడుల నుంచి ప్రజలను రక్షించుకునేందుకు గ్రామస్తులు నిర్మించిన బురుజును సందర్శించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అన్యాయానికి వ్యతిరేకంగా ధైర్యంగా నిలిచిన పూర్వీకులకునివాళులర్పించారు.మహిళల ఆర్థిక సాధికారత కోసం స్వయం సహాయక సంఘాల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను కేంద్ర మంత్రి ప్రస్తావించారు. 'లఖ్‌పతి దీదీ' కార్యక్రమం ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, బ్యాంకు రుణాలు, శిక్షణ , వివిధ ఉ పాధి అవకాశాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాలు తయారు చేస్తున్న ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, ఇంకా లఖ్‌పతి దీదీలుగా మారని మహిళలను కూడా శిక్షణ, బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా యంత్రాంగాన్ని సూచించారు.పేదలకు సొంత ఇళ్లు కల్పించేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజనను సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు అందించేందుకు చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెంచేందుకు ఆధునిక, అభివృద్ధి చెందిన వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడంతో పాటు, తెలంగాణలో వ్యవసాయ అభివృద్ధికి సమగ్ర రోడ్‌మ్యాప్ రూపొందించనున్నట్లు తెలిపారు. పంట నష్టాల సమయంలో రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పంట బీమా వంటి పథకాల అమలుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, పేదల గృహ నిర్మాణం వంటి అంశాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతులు, మహిళలు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి, రహదారుల నిర్మాణానికి, రైతులకు ఆర్థిక సహాయానికి, స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గ్రామీణ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకునేందుకు కార్యక్రమానికి హాజరైనందుకు శ్రీ కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజలు చేసిన పోరాటాన్ని, గ్రామాల రక్షణ కోసం నిర్మించిన బురుజులను ఆయన ప్రస్తావిస్తూ, సెప్టెంబర్ 17కు చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. రైతులు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.రంగారెడ్డి జిల్లాలో పలు గ్రామాలను అనుసంధానించే రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. తిమ్మాపూర్ పరిసర ప్రాంతాల్లో రూ.17 కోట్లతో రహదారి పనులు, శ్రీశైలం రోడ్డు నుంచి లేమూరు, అగ్రిమల, అవనిగడ్డ, తిమ్మాపూర్ వరకు సుమారు రూ.38 కోట్లతో రహదారి నిర్మాణం, పలు గ్రామాలను కలుపుతూ మరో రహదారి నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, బ్యాంకులు, కమ్యూనిటీ హాళ్లు, ఆరోగ్య కేంద్రాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందన్నారు.రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు, భూసార పరీక్షలు, ఎరువుల సబ్సిడీ, మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు తదితర పథకాల ద్వారా కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. కరోనా సమయంలో ఉచిత వ్యాక్సినేషన్‌తో పాటు దేశవ్యాప్తంగా పేదకుటుంబాలకు ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ కొనసాగించిందన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీ కిషన్ రెడ్డి కోరారు.కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ మాట్లాడుతూ, దేశంలోని పేదలు, రైతులు, మహిళల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పేదలు, రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల ద్వారా అర్హులకు ప్రభుత్వ సహాయం చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నాయకత్వంలో వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోని రైతులు, మహిళలు, పేదల అభ్యున్నతి కోసం ఆయన మరింతకాలం సేవలందించాలని ఆకాంక్షించారు.చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో పేదరికాన్ని ఆహారం, దుస్తులు, కనీస వసతులు లేని పరిస్థితులతో నిర్వచించేవారని, ప్రస్తుతం గ్రామాల్లో ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని పేర్కొన్నారు.గతంలో గ్రామాల్లో కొద్ది ఇళ్లకే బ్యాంకు ఖాతాలు, మరుగుదొడ్లు, ద్విచక్ర వాహనాలు వంటి సౌకర్యాలు ఉండేవని, ప్రస్తుతం దాదాపు ప్రతి ఇంటికి బ్యాంకు ఖాతా, మరుగుదొడ్డి, ద్విచక్ర వాహనాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని అన్నారు.ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలు, రాజకీయ భేదాలకు అతీతంగా గ్రామస్థులు అభివృద్ధి కార్యక్రమాలకు తమ ఆశీర్వాదం అందించాలని కోరారు.జిల్లా అదనపు కలెక్టర్ డా. కే. కిరణ్మయి మాట్లాడుతూ, రైతులు, మహిళా స్వయం సహాయక సంఘాలు గ్రామీణాభివృద్ధికి కీలకంగా నిలుస్తున్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మహిళా సంఘాలకు వివిధ రంగాల్లో ఉపాధి, ఆర్థిక అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28.80 లక్షల మంది గ్రామీణ పేద మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా అనుసంధానమై ఉన్నారని తెలిపారు.రంగారెడ్డి జిల్లాలో 17,959 స్వయం సహాయక సంఘాలు, 58,600 మంది లఖ్‌పతి దీదీలు, రూ.535 కోట్ల పెట్టుబడితో 27,021 మహిళా ఆధ్వర్యంలోని సంస్థలు పనిచేస్తున్నాయని వివరించారు. ప్రజా పంపిణీ, ధాన్యం సేకరణ వంటి కార్యకలాపాల్లోనూ మహిళా సంఘాలు చురుకుగా భాగస్వాములవుతున్నాయని, జిల్లాలో 30 ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్వయం సహాయక సంఘాల మహిళలు నిర్వహిస్తూ విజయవంతంగా కార్యకలాపాలు చేపడుతున్నారని తెలిపారు. అదేవిధంగా మహిళలకు రవాణా వాహనాలు, కుట్టు కేంద్రాల ద్వారా పాఠశాల యూనిఫారాల తయారీ, పశుసంవర్ధక తదితర రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో సహజ వ్యవసాయానికి ప్రోత్సాహం అందిస్తున్నామని, మహిళా రైతులు ఇతర రైతులకు సహజ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. సహజ వ్యవసాయ పరికరాలను రైతులకు అందించే స్టార్టప్ సంస్థలు కూడా జిల్లాలో అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి కిసాన్ పథకం కింద జిల్లాలో 1,95,529 మంది రైతులకు 23 విడతల్లో రూ.709 కోట్ల మేర ఆర్థిక సహాయం అందిందని, రైతుల నమోదు కార్యక్రమం ద్వారా 2,49,610 మంది రైతులను ఈ పథకం పరిధిలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రైతులు, మహిళా సంఘాల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి డిపిఓ సురేష్ మోహన్ పిడి డిఆర్డిఏ శ్రీలత, గ్రామ సర్పంచ్ అంజమ్మ, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం)**

అమ్మ వారి కృపా కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ లోని ప్రసిద్ధ కనకదుర్గమ్మ అమ్మవారిని గురువారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ఎమ్మెల్యే ను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారి కృపతో పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



# బొల్లారం డివిజన్‌లోని బాలాజీనగర్‌లో వినాయక మండపం వద్ద భారీ అన్నదానం

**మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు వేల మందికి ప్రసాదం పంపిణీ**







**పటాన్ చెరు, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం):**

బొల్లారం డివిజన్ పరిధిలోని బాలాజీనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లారం డివిజన్ పరిధికి చెందిన పలు రాజకీయ పార్టీల నాయకులు వినాయకుడి పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. మండపాన్ని సందర్శించిన వారందరినీ కండువాలు కప్పి ఘనంగా సత్కరించారు. సుమారు రెండు వేల మంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు.వినాయక చవితి సందర్భంగా బాలాజీనగర్‌లో ఏర్పాటైన మండపం వద్ద జరిగిన ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి నేతృత్వంలో మండపం నిర్వాహకులు, స్వయంసేవకులు సమర్థవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమాలు పూర్తయిన తర్వాత అన్నప్రసాదం పంపిణీ చేశారు. రాజకీయ భేదాలు పక్కన పెట్టి వివిధ పార్టీల నాయకులు ఒకేచోట చేరి వినాయకుడిని దర్శించుకోవడం, అన్నదానంలో పాల్గొనడం గమనార్హం. సందర్శకులకు కండువాలు కప్పి సన్మానం చేయడం ద్వారా ఆతిథ్యం అందించారు. ఈ కార్యక్రమం ద్వారా వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం అందించడం సామాజిక సేవకు మరో ఉదాహరణగా నిలిచింది.



# వలస కుటుంబానికి కొండంత అండ.. కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి దాతృత్వం

**గుండెపోటుతో వృద్ధురాలి మృతి.. రూ. 15 వేల ఆర్థిక సాయం, అంత్యక్రియలు జరిపించి మానవత్వం చాటుకున్న నాయకుడు**

**పటాన్ చెరు,సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం):**

ఓట్లు, రాజకీయాలతో సంబంధం లేకుండా ఆపదలో ఉన్న పేద కుటుంబానికి అండగా నిలిచి స్థానిక నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. బిహార్ నుంచి వలస వచ్చి బొల్లారంలో నివాసముంటున్న ఓ నిరుపేద వృద్ధ దంపతుల కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచి స్థానికుల ప్రశంసలు అందుకుంటున్నారు.

**ఉన్నట్టుండి కుప్పకూలిన వృద్ధురాలు**

బిహార్ రాష్ట్రానికి చెందిన యమునా మాధవ్ (70), లాల్ మునీ దేవి (65) దంపతులు బొల్లారం (272 డివిజన్) పరిధిలో నివాసముంటూ జీవనం సాగిస్తున్నారు. యమునా మాధవ్ విధులకు వెళ్లిన సమయంలో, ఇంట్లో నుంచి బయటకు వస్తూ లాల్ మునీ దేవి ఒక్కసారిగా గుండెనొప్పితో కుప్పకూలిపోయారు. దీన్ని గమనించిన ఇంటి యజమాని, పక్కింటి వారు భయాందోళనకు గురై వెంటనే స్థానిక నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డికి సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న ఆనంద్ కృష్ణారెడ్డి, వెంటనే వైద్యుడిని రప్పించి పరీక్షలు చేయించారు. అప్పటికే ఆమె గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అనంతరం విధుల్లో ఉన్న ఆమె భర్తకు, బెంగళూరులో ఉంటున్న కుమారుడికి సమాచారం అందించారు.ఆర్థిక స్తోమత లేని ఆ కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకున్న ఆనంద్ కృష్ణారెడ్డి దహన సంస్కారాలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధుల నుంచి తక్షణమే రూ. 10,000 అందజేశారు. అనంతరం సొంత ఊరికి వెళ్లి పదవ రోజు కర్మకాండలు నిర్వహించుకోవడానికి చేతిలో డబ్బు లేకపోవడంతో మరో ఐదు వేల రూపాయలు అందించారు.



# శంషాబాద్ సర్కిల్లోని పలు గణేష్ ఉత్సవాలలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంషాబాద్ డివిజన్ పరిధిలో కొలువై ఉన్న పలు గణేష్ మండపాలను సందర్శించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, శంషాబాద్‌లోని లి ఆర్బి నగర్, మధురా నగర్, వివేకానంద కాలనీలి తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు ఆయన స్వయంగా వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరునికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్బి నగర్,మధురా నగర్, వివేకానంద కాలనీ సహా శంషాబాద్ డివిజన్‌లోని పలు ప్రధాన మండపాలను సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజలందరికీ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు మెండుగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను మరియు యువకులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ నాయకులు, ఉత్సవ సమితి నిర్వాహకులు, కాలనీవాసులు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి గణపతిని పూజించడం అభినందనీయం

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం)**

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి గణపతులను పూజించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి అన్నారు. వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నెంబర్ 19సి బ్లాక్ లో రాపిడ్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి, ఇతర నాయకులు శ్రీ విఘ్నేశ్వర స్వామి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆ దేవ దేవుడు మహాగణపతి స్వామి వారి ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరూ, ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, గడ్డం రాజేశ్వర రెడ్డి, మాయ రాజయ్య, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, నరేందర్ గుప్తా, అక్కిరెడ్డి, స్వామి, నాగరాజు, డాక్టర్ పవన్ కుమార్, చల్ల పవన్ రెడ్డి, భారత్ రెడ్డి, భాను ప్రసాద్,సంతోష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మహేష్, రాజు ఇతర నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733